



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక






సంపుటి: 01 సంచిక : 258. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.02.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# తెలంగాణ జలాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు 2015లో చేసిన సంతకాలే తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనంగా మారాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర జలాల విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని, తెలంగాణ హక్కుల సాధన కోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్‌లో 'గోదావరి–బనకచర్ల' అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను కేసీఆర్, హరీశ్ రావులే చూశారు. వారే రాష్ట్ర నీటి హక్కులను కాపాడతారని ప్రజలంతా భావించారు. కానీ దురదృష్టవశాత్తు వారి నిర్ణయాల వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగింది" అని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీలకు గాను తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని, మిగిలిన 68 శాతం నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని 2015లో వారే సంతకాలు చేశారని రేవంత్ ఆరోపించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతం ప్రకారం చూస్తే వాస్తవానికి తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ప్రాజెక్టులను గత పదేళ్లలో పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రానికి



కేటాయించిన 299 టీఎంసీల నీటిని కూడా పూర్తిగా వాడుకోలేని దయనీయ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తమ ప్రాజెక్టులను పూర్తిచేసుకొని నీటిని తరలించుకుపోతోందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, నీటి హక్కుల పరిరక్షణలో వెనకడుగు వేసేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

మెదక్ :అమృత్ తెలంగాణ: 'సిగాచి' దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యం నష్టపరిహారంగా రూ.కోటి చెల్లించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి కెమికల్స్ పరిశ్రమను మంగళవారం నాడాయన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ్మ, వివేక్ వెంకటస్వామితో కలిసి సందర్శించారు. అధికారుల్ని ఆడిగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు.

ధైర్యంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ప్రభుత్వం తరపున ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించారు. అనంతరం అక్కడే ఫైర్, డిజాస్టర్, పరిశ్రమల శాఖ, హైడ్రా, పోలీస్, రెవెన్యూ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఊహాజనితంగా ఆలోచించడం తగదనీ, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి వాస్తవాలు వెలుగులోకి తెచ్చి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దుర్ఘటనను మానవతా కోణంలో చూడాలన్నారు. ఈ సందర్భంగా సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై సీఎం సీరియస్ అయ్యారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా సిగాచి యాజమాన్యం ఘటనా స్థలానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారి తరపున బాధితులకు ఏం భరోసా ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

యాజమాన్య నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ఎక్స్‌గ్రేషియా విషయంలో మానవతా దృక్పథంతో ఉండాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గాని, తెలంగాణలో గాని ఇంత వరకు ఇంత మంది ప్రాణాలను బలిగొన్న సంఘటన జరగలేదన్నారు. అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో సహాయ చర్యల్ని చేపడుతున్నాయని చెప్పారు. దుర్ఘటనలో బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వాళ్లు ఉన్నట్టు ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు.

ఇప్పటి వరకు 36 మంది మరణించారనీ, మరికొందరి ఆచూకీ తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రమాద సమయంలో కంపెనీలో 143 మంది



పనిచేస్తున్నారని, వారిలో 58 మంది క్షేమంగా ఉన్నట్టు అధికారుల వద్ద సమాచారముందని చెప్పారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కంపెనీ యాజ మాన్యాన్ని ప్రభుత్వ పరంగా ఆదేశించినట్టు తెలిపారు. ఆ మేరకు పరిశ్రమ యాజమాన్యంతో మంత్రులు మాట్లాడి నష్టపరిహారం అందేలా చూస్తారన్నారు. తీవ్ర గాయాలపాలై, పని చేసుకోలేనిస్థితిలో ఉన్న వాళ్లకు రూ.10 లక్షలు, కొంత కాలం తర్వాత పని చేసుకోగలిగిన వాళ్లకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ పరిహారాన్ని పరిశ్రమ యాజ మాన్యం, ప్రభుత్వం కలిసి అందచేస్తాయని వివరించారు.

గాయపడినవారికి మెరుగైన వైద్యం అందిస్తామనీ, అందుకయ్యే ఖర్చుల్ని ప్రభుత్వం, కంపెనీ చూసుకుంటా యని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరి నిర్లక్ష్యం ఉన్నదో విచారణ జరిపి చర్యలుతీసుకుంటామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానంతో కొన్ని సూచనలు, మార్గదర్శకాలకు ఇచ్చేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రమల యజమానులు కూడా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కూడా తనిఖీలు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన, గాయపడిన వారి పిల్లలకు గురుకులాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో తక్షణసాయం కింద ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలను కలెక్టర్ ఆధ్వర్యంలో అందించారు.

# నీటిహక్కుల కోసమే పోరాటం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మాజీ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే తెలంగాణకు మరణ శాసనాలు అయ్యాయని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమ ర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నీళ్లే మన ప్రధాన ఎజెండా అని, ఇప్పుడు కూడా మన నీటి హక్కులను కాపాడడమే మా పోరాట మని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా మారిన బనకచర్ల ప్రాజెక్టుపై మంగళవారం ప్రజాభవన్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి సీఎంతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, గడ్డం వివేక్, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు అర్కా వేణుగోపాల్‌రావు, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సలహాదారు ఆదిత్యనాద్ దాస్ పాల్గొన్నారు.

రూ.7 వేల కోట్ల కరెంటు బిల్లులు:సీఎం

కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.7 వేల కోట్ల కరెంటు బిల్లులు వచ్చాయని సీఎం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ పునరుజ్జీవం కోసం పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారనీ, అందుకే నీళ్ల సెంటిమెంట్‌ను మళ్లీ వాడుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ఏపీ సీఎంను, తెలంగాణ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ బద్నాం చేస్తున్నదని నిరసన తెలిపారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలించేందుకు కేసీఆర్ కుట్ర చేశారని ఆరోపించారు. ఇందులో భాగంగానే రోజా ఇంటికెళ్లి రాగి సంకటి, చేపల పులుసు తిని రాయలసీమను రత్నాల సీమ చేస్తానని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. మాకు రాగి సంకటి, చేపలు పులుసు వద్దనీ, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుకు అనుమతుల తిరస్కరణ తాత్కాలికమేననీ, పున:పరిశీలన తర్వాతైనా మళ్లీ తెరమీదకు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలోని ప్రధాని మోడీ సర్కార్ మనుగడ చంద్రబాబు మీద ఆధారపడి ఉందనీ, చంద్రబాబు మనుగడ గోదావరి జలాలపై ఆధారపడి ఉందని అన్నారు.

'11 ఏండ్లుగా తెలంగాణకు బీజేపీ అన్యాయం'

11 ఏండ్లుగా తెలంగాణను కేంద్రంలోని బీజేపీ నిర్లక్ష్యం చేస్తోందనీ, రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న బీజేపీపై పోరాటం ఉధృతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ తెచ్చిన బీఆర్ఎస్‌ను బతికించేందుకు బీజేపీ



ప్రయత్నిస్తున్నదని వివరించారు. రాష్ట్ర హక్కులను కాలరాసేందుకే బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చామా ? అని ప్రశ్నించారు. ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు, వాళ్ల రాష్ట్రం కోసం ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారనీ, తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు మాత్రం రాష్ట్రం కోసం ఏమీ చేయడం లేదని అన్నారు. నీటి కేటాయింపులపై కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారానికి కిషన్‌రెడ్డి ఎందుకు ప్రయత్నించడం లేదని నిలదీశారు. కేసీఆర్ కోసమే కిషన్‌రెడ్డి పనిచేస్తున్నారనీ, ఆయన మాట్లాడే ప్రతిమాట కేసీఆర్ దగ్గర నుంచే వస్తున్నదని ఆరోపించారు. నీటి పంపకాల గురించి చర్చించేందుకు మేము వస్తున్నామంటే ఆయన ముందు వెళ్లి కేంద్ర మంత్రిని కలుస్తున్నారనీ, కిషన్‌రెడ్డి తీరు అనుమానాలకు తావు ఇస్తున్నదని అన్నారు. కేంద్ర మంత్రులను కలిసేందుకు కిషన్‌రెడ్డి మాతో కలిసి ఎందుకు రావడం లేదనీ, మాకంటే ముందే వెళ్లి రహస్యంగా వెళ్లి చర్చించాల్సిన అవసరమేంటి అని ప్రశ్నించారు.

మొదటి పంటకే నీళ్లు లేవు: సీఎం

గోదావరి వరద జలాలను తరలిస్తే తెలంగాణకు ఇబ్బందేంటని ఏపీ వాదిస్తున్నదనీ, మరీ నికర జలాల్లో మా వాటాపై ఏపీ ఎందుకు అభ్యంతరం చెబుతున్నదని సీఎం అడిగారు. మూడో పంట కోసమే ఏపీ ప్రయత్నిస్తున్నదనీ, ఇక్కడ మాకు మొదటి పంటకే నీళ్లు లేవని అన్నారు. మా నీటి వాటాలపై ఏపీ కూడా సహకరించాలని కోరారు. కేసీఆర్ హయాంలో జరిగిన చర్చల మేరకే చంద్రబాబు ప్రాజెక్టు కడుతున్నారని గుర్తు చేశారు.

# డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మానసిక వైద్యుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇంద్రజాల విద్య ద్వారా మూఢ నమ్మకాల నుంచి ప్రజలను జాగృతం చేయడంలో పట్టాభిరామ్ ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. తన ఇంద్రజాల విద్య ద్వారా అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేసిన పట్టాభిరామ్ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. పట్టాభిరామ్ ఆత్మకు శాంతి



చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారంనాడిక్కడి ప్రజాభవన్‌లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) ఉన్నతాధికారులు, డైరెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరా ఎక్కడైనా ట్రిప్ అయితే వెంటనే ఆ సమాచారం కంట్రోల్ రూమ్‌కు సమాచారం వచ్చేలా ఫీడర్ ఔటేజ్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్ఓఎమ్ఎస్)ను త్వరగా అమల్లోకి తేవాలని అధికారులను ఆదేశించారు. డిస్కం పరిధిలోని 6,500 ఫీడర్లలో, 5,500 ఫీడర్లలో ఎఫ్ఓఎమ్ఎస్‌ను అమల్లోకి తెచ్చామనీ, మిగిలిన ఫీడర్లలోనూ ఈ టెక్నాలజీని త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్, వినియోగదారులకు మెరుగైన సేవలు, కార్యాలయంలో ఫైళ్ల పరిష్కారం వేగవంతంగా జరగడం వంటి పలు అంశాల ప్రాతిపదికగా డిస్కంకు ఐఎస్ఓ 9000 సర్టిఫికెట్ రావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యుత్ సిబ్బంది కోసం ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను పరిశీలించాలని చెప్పారు. 108 అంబులెన్స్ తరహాలో విద్యుత్ శాఖలో 1912 నంబర్‌కు ఫోన్ చేస్తే ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ప్రత్యేక వాహనంతో సమస్యలు ఉన్నచోట క్షణాల్లో

పరిష్కారాలు చేపడుతున్నారని తెలిపారు. విద్యుత్‌శాఖ అందిస్తున్న సేవలపై వినియోగదారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పూర్తి సహకారం ఇస్తున్నారు: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నిధుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ శాఖకు పూర్తి మద్దతు ఇస్తున్నారని, కాబట్టి నిధుల గురించి ఆలోచించకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో రహదారులు, భవనాల (ఆర్అండ్‌బీ) శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. "ప్రమోషన్లు, పోస్టింగుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అన్నీ పూర్తి చేశాం. ఇప్పుడు మీరంతా ఫలితాలు చూపించాల్సిన సమయం వచ్చింది" అని అధికారులకు స్పష్టం చేశారు. శాఖ పరిధిలోని అన్ని రకాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, ఏమాత్రం జాప్యం తగదని ఆయన తేల్చిచెప్పారు. చీఫ్ ఇంజినీర్లు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పనుల నాణ్యతను స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. ఇకపై జరిగే ప్రతి సమీక్ష సమావేశానికి పనుల్లో ఎంత పురోగతి సాధించారో స్పష్టమైన నివేదికతో హాజరుకావాలని ఆదేశించారు.

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం, ఇతర ప్రాజెక్టులకు నిధుల కొరత లేదని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆసుపత్రులు, నాణ్యమైన రహదారులను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. రెండు రోజుల్లో హ్యామ్ (హెచ్ఏఎం) రోడ్ల ప్యాకేజీలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్‌లను, వర్టికల్ కర్వ్‌లను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీర్లకు సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# మాల సంఘం ఆధ్వర్యంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ డాక్టర్ క్రాంతి కుమార్ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపిన మాల సంఘం నాయకులు వేడుకలు



రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ సన్మానిస్తున్న మాల సంఘం నాయకులు



డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ ఆడే క్రాంతికుమార్ సన్మానిస్తుంది దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా మాల సంఘం శాఖ డాక్టర్ డే సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ డా.రాథోడ్ జైసింగ్ డా.ఆడే క్రాంతి కుమార్ యం.డి, డా.విజయ్ మోహన్ రాజ్ యం.యస్, డా.సాయి క్రిష్ణ యండి. ను సన్మానించడం జరిగింది. డాక్టర్ ల యొక్క సేవలను కొనియాడారు. మీరంత పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొప్పుల రమేష్,

నాయకులు దాసరి బాబన్న, పాశం రాఘవేంద్ర,బోండ్ల వెంకట స్వామి, ముచ్చ రఘు, మేదరి స్వామి, పోశేట్టి తదితరులు పాల్గొన్నారు.

# క్యాంప్ కార్యాలయం లో సంబంధిత విద్యా, వైద్యం, సివిల్ సప్లై ఇంజనీర్, eepr, తదితర అధికారులతో ఆయా శాఖల పెండింగ్ నిర్మాణాల పనుల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి క్యాంప్ కార్యాలయం లో సంబంధిత విద్యా, వైద్యం, సివిల్ సప్లై ఇంజనీర్, eepr, తదితర అధికారులతో ఆయా శాఖల పెండింగ్ నిర్మాణాల పనుల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించి పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయా శాఖలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాల పురోగతి పై శాఖల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. బడిబాట కు సంబంధించిన ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ 65000 కాగా ఇప్పటికి వరకు 58000 చేరుకున్నామని, ఇంకా 4000 పెండింగ్ ఉ ందన్నారు జూనియర్ కాలేజీ లకు సంబంధించిన 4206 ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ అందులో 2,582 వరకు పూర్తి చేయడం జరిగిందని, అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ స్కూల్ వర్క్స్ డ్రింకింగ్ వాటర్ టాయిలెట్స్ కాంపౌండ్ వాల్స్ ఇతర పెండింగ్ రిపేర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బేల, ఇంద్రవెల్లి, నార్నూర్, తలమడుగు మండలాల్లో భవిత కేంద్రాల మౌళిక వసతుల నిర్మాణ పనులతీరు, గ్రౌండిగ్, చేపడుతున్న పనులను AE, DE లకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం మౌళిక వసతుల కల్పన కై నిధులు కేటాయించిందని, పాఠశాలల్లో, కేజీబీవి లలో పెండింగ్ నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, భవిష్యత్తులో మళ్ళీ మరమ్మత్తులు రాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. FLN, AI 17 స్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ స్కూల్ లో జరుగుతున్నాయా లేదా అని ఆరా తీశారు. EE PR ద్వారా జన్మన్ లో మంజూరైన 6 రోడ్ల నిర్మాణం పనులు, ఆయా మండలాల్లో నిర్మిస్తున్న సబ్ సెంటర్, పొలంబాటలో చేపడుతున్న నిర్మాణ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు . అనంతరం వైద్య శాఖకు సంబంధించి 15th ఫైనాన్స్ కమిషన్ నిధుల పై చర్చించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, dmho, deo, DM, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

# పురుగుల మందు తాగి ఒకరి మృతి

భూ వివాదంలో పలువురి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య..... భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.... ఆనందరావు చావుకు కారణమైన వారికి కఠినమైన శిక్షలు విధించాలని కోరుతున్న గ్రామస్తులు....



పురుగుల మందు తాగి మృతి చెందిన ఆనందరావు పటేల్ ఫైల్ ఫోటో

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జూన్ 1 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి, గ్రామానికి చెందినహో నార్వాడే ఆనంద్ రావు, కుస్లి గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ జీవితాన్ని ఆనందంగా గడపలంటూ మనిషి జన్మ మరోసారి రాదంటూ ఉన్నన్ని రోజులు సుఖ సంతోషాలతో కులమత బేధాలు లేకుండా అందరితో కలిసిమెలిసి జీవించాలంటూ అందరికీ చెప్పే ఆనందరావు ఆత్మహత్య చేసుకొని మరణించడంతో గ్రామంలో విషాద చాయలు నేలక్కున్నాయి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల నుండి భూ వివాదం కారణంగా మనస్థాపం చెంది పుర

# నూతన డివిఎంసి మెంబర్ గా శశికాంత్




అమృత్తెలంగాణఅదిలాబాద్ న్యూస్ శశికాంత్ . ఆదిలాబాద్. డివిఎంసి మెంబర్ గా తలమడుగు మండల లోని సాయిలింగి గ్రామానికి చెందిన ఐండ్ల శశికాంత్ డివి ఎం సి మెంబర్ గా రావడం చాలా సంతోషమని జిల్లా మండల మాల సంఘం నాయకులు పేర్కొన్నారు జిల్లా ప్రజల కోసం ఎస్సీ ఎస్టీల పైన జరుగుతున్న దాడుల కోసం పనిచేయాలని జిల్లా మాల సంఘం నాయకులు సూచించారు

# యువ నాయకులు సమన్ పెల్లి శేఖర్ పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బజార్ హత్నూర్ మండల యువ నాయకులు సమన్ పెల్లి శేఖర్ గారి తండ్రి ఇటీవలే చనిపోయిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ వారి ఇంటికెళ్ళి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# డా. అంకిత్ ఏగురుకు ఘన సన్మానం



జడ్చర్ల: అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ డాక్టర్స్ దినోత్సవ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని ఏగూరు ప్రైమ్ ఆస్పత్రి ఆర్థోపెడిక్ డాక్టర్ అంకిత్ సేవలను గుర్తిస్తూ ఏగురు ఆస్పత్రి వైద్య బృందం ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తూ, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ ఎంతోమందికి ఎన్నో రకాలుగా

సేవలు అందిస్తున్న ఏగూరు ప్రైమ్ ఆస్పత్రి డాక్టర్స్ బృందానికి ఈరోజు లయన్స్ క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

# శిథిలావస్థ పాఠశాలల భవనాలను కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల కూల్చివేతకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిథిలావస్థ పాఠశాల భవనాల కూల్చివేత, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదల, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు. అన్ని మండలాల్లో తహసీల్దారులు కలిసి శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అత్యంత ప్రమాదకరమైన భవనాలను మాత్రమే కూల్చివేతకు సిఫారసు చేయాలన్నారు. విద్యార్థులంతా భద్రతా వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శిథిలావస్థ భవనాల్లో విద్యార్థులు కూర్చోవద్దని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి నుంచి పూర్వ ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల నుంచి ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు వివిధ స్థాయిల్లో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవ్వకుండా చూడాలన్నారు. గురుకులాలు, ఇతర సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తూ, ఇప్పటికి కూడా తరగతులకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి వారితో మాట్లాడి తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ సీట్లు సాధిస్తే తిరిగి వారికి ఆయా విద్యాసంస్థల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తామని భరోసా వారికి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, ఏసీజీఈ పరమేశ్వర్, విద్యాశాఖ అధికారులు నరసయ్య, లింబాద్రి, ప్రవీణ్, ఎంఈఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ కృష్ణంరాజు,ను సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు



డాక్టర్స్ డే సందర్భంగా కృష్ణంరాజును సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

నిర్మల్ జిల్లా జులై,1 అమృత్ తెలంగాణ, నిర్మల్ జిల్లా కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కృష్ణంరాజును, ఘనంగా సన్మానిస్తున్న బిసి సంఘం జిల్లా నాయకులు పొన్నం నారాయణ గౌడ్, మాట్లాడుతూ ఎందరో అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రజలకు ముఖ్యంగా పేదలకు మానవత్వ కోణంలో కంటి వైద్యాన్ని అందిస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజల మన్నాలు పొందుతున్న డాక్టర్ కృష్ణంరాజు,ను సన్మానించడం గర్వకారణం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల జన్మదిన వేడుకలు



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: కడ్తాల్ మండల కేంద్రం మైసిగండి ఆలయంలో సోమవారం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ అధ్యక్షులు గువ్వల బాలరాజ్ జన్మదిన వేడుకలు అచ్చంపేట భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. రాజు నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని అలమాస్గూడ క్రికెట్ స్టేడియంలో కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లను అందజేశారు. అచ్చంపేట నియోజకవర్గం నుండి గువ్వల బాలరాజు అభిమానులు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, అచ్చంపేట మాజీ మున్సిపాలిటీ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ కర్తాల్ టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, నాయకులు, నరసింహ, లాయక్ అలీ, అంజి ,మహేష్, శ్రీకాంత్, వెంకటేష్, సురేష్ ముబిన్ ,శివ కమల్ రాజ్ ,రమేష్, రాజేష్ కుంభం ప్రవీణ్ గౌడ్ ,వేముల రాజేశ్వరరావు, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మద్యపానంకు యువత దూరంగా ఉండాలి: రవి పటేల్

మల్హర్ రావు :అమృత్ తెలంగాణ: గంజాయి, మద్యపానం, ధూమపానానికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కౌటం రవి పటేల్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గతంలో మండలంలో పలు సంఘటనలు జరిగిన దృశ పిల్లలంతా జాగ్రత్తగా ఉండాలని విద్యపై మక్కువ పెంచుకోవాలని ప్రతిరోజు వ్యాయామం చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు పెట్టాలని, మంచి విద్య పొందే విధంగా మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత పాటించాలని రవి పటేల్ ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు మేనం సంతోష్, అనంతుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలి.

పూర్తి ప్రశాంతమైన జిల్లాను ఆదిలాబాద్ ప్రజలకు అందజేసేలా పోలీసు విధులు నిర్వహించాలి
ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.
ప్రతి గ్రామానికి ఒక విపిఓ ని కేటాయించి వారి ఫోన్ నెంబర్ గోడలపై రాయించాలి,
మరియు పోలీసు మీకోసం కార్యక్రమాలు నిర్వహించాలి.
రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి .
రానున్న పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి.
ఈరోజు నుండి జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం
నెలరోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమలు.
డయల్ 100 ను ప్రజలు విరివిగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి.
పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించాలి.
పెండింగ్లో ఉన్న కేసుల ప్రస్తుత స్థితిగతులు, వాటి కారణాలపై సమీక్ష.
నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలు అధికారులు సిబ్బంది సమక్షంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేతృత్వంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది గ్రామాలలో సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహిస్తూ గ్రామీణ స్థాయి ప్రజలకు మరింత సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. రానున్న పంచాయతీ ఎలక్షన్లకు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండటానికి గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్న నిమిషాల వ్యవధిలో పోలీసులకు సమాచారం అందేలా ఉండాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క గ్రామానికి విలేజ్ పోలీసు ఆఫీసర్ ను కేటాయించి ఆ గ్రామాలలో పోలీసు అధికారుల పేర్లు గోడలపై రాయించాలన్నారు. సమాధానం ముఖ్యమైన సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు స్టేషన్ హౌస్ అధికారి సంఘటనా స్థలాన్ని పరిశీలించి సరైన దర్యాప్తు కేటాయించాలని దీనివల్ల పోలీసులపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఈరోజు నుండి ఆరు నెలల పాటు ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమవుతుందని జిల్లాలో ఇద్దరు సీఐలు పద్మ అంజమ్మ ఆధ్వర్యంలో రెండు బృందాలు ఆదిలాబాద్ మరియు ఉట్నూర్లలో బాల కార్మికుల నిర్మూలన పై కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దుర్మార్గంగా వ్యవహరిస్తూ బాలల చేత వెట్టిచాకిరి చేపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా డయల్ 100 సేవలపై పోలీసు మీకోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తమ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ గా తెలియజేయాలన్నారు. ఈరోజు నుండి నెలరోజుల పాటు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని అనుమతులు లేకుండా ఇలాంటి సభలు ర్యాలీలు నిర్వహించకూడదు అని తెలిపారు. గుంపులు, గుంపులుగా ప్రజలు తిరగడానికి అనుమతులు లేవని, మారణాయుధాలు కథలు లాంటి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ముందస్తు అనుమతులు లేకుండా ఇలాంటి సభలు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ పద్ధతి ప్రకారం యూనిఫామ్ ధరించి విధులు నిర్వహించాలని సూచించారు.నేరాల నియంత్రణకై ప్రత్యేకంగా రాత్రి సమయాలలో గా, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ప్రమాదాల నివారణకి రాత్రి సమయాలలో సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో అసాంఘిక కార్యక్రమాలను రూపుమాపే దిశగా జిల్లా పోలీసు వ్యవస్థ పటిష్ట మైన చర్యలు చేపడితూ, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మాదక%స్త్ర% ద్రవ్యాలను, గంజాయి లాంటి వాటిని జిల్లాలు రూపుమాపే దిశగా గట్టి చర్యలు చేపట్టాలని గంజాయి అమ్మేవారిని తాగే వారిని పండించే వారి పట్ల పోలీసు కేసులు నమోదు చేయాలని సూచించారు. ఓపెన్ డ్రింకింగ్, న్యూసెన్స్ లలో, రాత్రి సమయాలలో రోడ్లపై పుట్టినరోజు వేడుకలు చేసేవారిపట్ల ఈ పెట్టి కేసులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువులు లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ధాబాలలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాప%ౠ

# జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం



భువనగిరి :అమృత్ తెలంగాణ: జిల్లాలో పిసి అండ్ పి ఎన్ డి టి చట్టం 1994 అమలుపై ఎం హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ సమావేశం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటి సభ్యులైన ప్రిన్సిపల్ జిల్లా - సెషన్స్ జడ్జి జయరాజు, భాస్కర్ రావు, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) , అడిషనల్ డీసీపీ భువనగిరి సియచ్ లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఎం మనోహర్, డా. యల్ యశోద, ప్రోగ్రాం అధికారి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా. బి. ప్రమీల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా జిల్లాలో పిసి - పి ఏన్ డి టి చట్టం అమలుపై, ఐ ఈ సి మెటీరియల్ ద్వారా లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాల నివారణకు స్కూల్లు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియచేసారు. లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాల నివారణకు జిల్లా స్థాయిలో హెల్ప్లైన్ నంబర్ 8074261809 ప్రారంభించడం జరిగిందనారు. జిల్లా లో ఎవరైనా లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాల తీసినట్లు ఐతే జిల్లా స్థాయిలో హెల్ప్లైన్ నంబర్ పిర్యాదు పిర్యాదు చేయగలరని తలియచేసారు. జిల్లాలో 2020 నుండి 2025 మధ్య 5 సంవత్సరాల గణాంకాల ఆధారంగా మండలాల వారీగా బాలబాలికల జనన నిష్పత్తిపై సమీక్ష నిర్వహించారు. లింగ నిష్పత్తి మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని. జిల్లాలో నూతన స్కానింగ్ సెంటర్లకు అనుమతి, పునర్నవీకరణ, సవరణలకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలించడం జరిగిందని, మార్చి మూడవ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి సూపర్వైజరీ బోర్డు సమావేశ నిర్ణయాలపై జిల్లాలో తీసుకోవలసిన అనుసరణ చర్యలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు, షోకాజ్ నోటీసులపై చర్యలు తీసుకొని కోర్టు కేసులుగా మార్చే దిశగా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా గర్భిణీ మహిళల ఏ ఏన్ సి ట్రాకింగ్, ఆయా మండలాల్లో ( ఎక్స్పెక్టెడ్ డేట్ అఫ్ డెలివరీ ) కి రాకుండా ఉన్న మహిళల వివరాలు సమీక్షించనున్నారు. ఇంటెలిజెంట్ రిస్క్ అనాలిసిస్ ఆధారంగా రిజిస్ట్రేషన్ లేని కేసుల గుర్తింపు చేపట్టాలన్నారు. ప్రతి జిల్లాలో వాట్సాప్ ఆధారిత ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రజలకు చట్టంపై అవగాహన పెంచే దిశగా ఇది ఉపయుక్తంగా ఉంటుంది. జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశాల నివేదికలను రాష్ట్ర అధికారులకు సమర్పించాలనే అంశం కూడా చర్చించారు. జిల్లా లో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ స్కానింగ్ సెంటర్ గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ పి.సి - పి.యన్.డి.టి ఆక్ట్, స్కానింగ్ సెంటర్ల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారు. ప్రతి నెల స్కానింగ్ సెంటర్ల ని తనిఖీ చేసి ఫారం - యఫ్ ఆడిట్ చేయాలన్నారు, జిల్లా లో లింగ నిష్పత్తిని వ్యత్యసాన్ని తగ్గించలన్నారు. జిల్లా లో డెకయ్ ఆపరేషన్లు చేయాలన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరిక్షలు నిర్వహిస్తే పి.సి / పి.యన్.డి.టి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కేకు కట్ చేసి డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో డా. సాయి శోభ, డా. శిల్పిని, వి అంజయ్య, వసంత కుమారి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ



భువనగిరి :అమృత్ తెలంగాణ: నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రయివేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. జూలై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అనిల్ కుమార్ ని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు కోశాధికారి పాండు, సింగన బోయిన సత్యనారాయణ, పూర్ణచందర్, కసుల వెంకన్న కాట చిన్నప్ప, చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య పోచంపల్లి చారి లు పాల్గొన్నారు.

# జన్నారం లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

జన్నారం : అమృత్ తెలంగాణ: జన్నారం మండల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని లైన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా తోట లచ్చన్న, క్లబ్ సెక్రటరీగా ఎర్ర ప్రవీణ్ క్లబ్ ట్రెజరర్ కామెరా ప్రేమ్ సాగర్, క్లబ్ ఉపాధ్యక్షులుగా రామడుగుల రమేష్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ తో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ గవర్నర్ లయన్ మోర బద్రిశం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ కస్తూరి సతీష్ కుమార్ , క్యాబినెట్ మెంబర్స్, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ,జక్కు భూమేష్ అంజితరావు, లయన్స్ పెద్దలు, లేడి లయన్స్ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# సామెల్ ఉత్తమ సేవలందించారు: కలెక్టర్



భువనగిరి :అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లా చీప్ ప్లానింగ్ ఆఫీసర్ గా సామెల్ ఉత్తమ ఉద్యోగ అధికారిగా జిల్లాలో సేవలు అందించారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజున సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి సామ్యూల్ పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చీఫ్ ప్లానింగ్ అధికారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కలెక్టర్ ఫండ్ నుండి ఏ ఒక్క ఫైల్ పెండింగ్ లేకుండా వేగవంతంగా విధులు నిర్వహించారన్నారు. జిల్లాకు సంబంధించిన ఎం.పి ల్యాడ్స్ తదితర ప్రభుత్వ స్కీములకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేశారన్నారు. స్వాతంత్ర , గణతంత్ర దినోత్సవాల సందర్భంగా అన్ని శాఖల ప్రగతి నివేదికను తీసుకొని ముఖ్య అతిథి ప్రసంగించేందుకు రాత్రి ,పగలు ఎంతో కృషి చేశారన్నారు.

ఇలా విధులలో ఆటకంకం లేకుండా చీఫ్ ప్లానింగ్ అధికారి సామ్యూల్ సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారు , వారి కుటుంబ సభ్యులు సుఖ శాంతులతో జీవితంలో ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భాస్కరరావు, ఏవో జగన్మోహన్ ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల ఇండ్ల స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే




భువనగిరి :అమృత్ తెలంగాణ: బస్వాపురం రిజర్వాయర్ ప్రాజెక్టులో ముంపుకి గురైనా బివన్ తిమ్మాపురం గ్రామస్తులకు భువనగిరి పట్టణ పరిధిలోని హుస్నేన బాద్ కాలనీలో కేటాయించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో కలిసి మంగళవారం రోజు పరిశీలించారు. కాలనీకి కావాల్సిన అన్ని సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామస్తుల కోరిన విధంగా కొత్త రోడ్డు సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ నిర్వాసితులు గ్రామాన్ని, ఇంటిని నిర్మించుకునేందుకు గ్రామస్థులతో మాట్లాడి త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే చెప్పారు. కాలనీలో త్వరగా మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ వంటి సదుపాయలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో నిధులు మంజూరు



ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని బ్రహ్మాంన్ గావ్ ఎత్తిపోతల పథకానికి మరమ్మతుల కోసం ప్రభుత్వం 5కోట్ల 88 లక్షల రూపాయల నిధులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చొరవతో మంజూరు చేసిందని ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరిపోతన్న మంగళవారం రాత్రి ఒక్క ప్రకటనలో తెలిపారు. కోట్లాది రూపాయలతో అప్పట్లో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పటికి, గత పది సంవత్సరాల్లో అప్పటి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నిర్లక్ష్యం మూలంగా రైతంగానికి చుక్క సాగు నీరు అందలేదని ఆయన ఆరోపించారు. గతంలో లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన పరికరాలు చోరీకి గురైన పట్టించుకోకపోవడం తో ప్రభుత్వ ధనం వృధా అయ్యిందన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్ గెలుపొందడంతో సాగునీటికీ పెద్దపీటవేశారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులకు నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అసెంబ్లీ లో గళం విప్పడంతో ప్రభుత్వం స్పందించి ఐదు కోట్ల 88 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. రైతుల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తారని ఆయన తెలిపారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధుల మంజూరుపై హర్షం




ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని బ్రహ్మాంన్ గావ్ లిఫ్ట్ ఇరిగేషన్ మరమత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై బ్రహ్మాంన్ గావ్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మా గ్రామానికి పంచాయతి భవన ప్రారంభోత్సవానికి వచ్చినపుడు పెండింగ్ లో ఉన్న బ్రహ్మాంగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని లిఫ్ట్ ఇరిగేషన్ పాలకవర్గ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ ,గ్రామస్థులతో పాటు తాను ఈ విషయం ను మంత్రి కి తెలియజేయడం జరిగిందన్నారు. దీంతో మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , దృష్టికి ప్రత్యేక0గా తీసుకెళ్లడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: గ్రామాల్లో ఎవరైనా సరే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఉపేందర్ చారి బెల్ట్ షాప్ నిర్వాహకులను హెచ్చరించారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఉపేందర్ చారి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిని ఎమ్మార్వో ముందు బైండ్ డోర్ చేయడం జరుగుతుందన్నారు.అలాగే కఠినమైన చర్యలు తప్పవు అన్నారు. బెల్ట్ షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నాయి అన్నారు. వాటన్నిటిని దృష్టి ఉంచుకొని బెల్ట్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులను నిర్వహించకూడదని ఎస్సై హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా సరే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఉపేందర్ చారి బెల్ట్ షాప్ నిర్వాహకులను హెచ్చరించారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఉపేందర్ చారి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిని ఎమ్మార్వో ముందు బైండ్




డోర్ చేయడం జరుగుతుందన్నారు.అలాగే కఠినమైన చర్యలు తప్పవు అన్నారు. బెల్ట్ షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నాయి అన్నారు. వాటన్నిటిని దృష్టి ఉంచుకొని బెల్ట్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులను నిర్వహించకూడదని ఎస్సై హెచ్చరించారు.

# ఆనవాళ్లు కోల్పోతున్న గ్రామీణం





చందుర్తి: అమృత్ తెలంగాణ: దేశానికి పల్లెలు పట్టు కొమ్మలు అన్నారు మేధావులు. ఆ నానుడి ఇప్పుడు రివర్స్ అయ్యింది. గ్రామాల్లో నూతన భవనాల నిర్మాణం చూస్తే నిజమే కదా అనిపించక మానదు. గ్రామాల్లో పెంకుటిండ్ల ఆనవాళు దిన దినం కోల్పోతున్నాయి. ఒక నాటి గ్రామాలు మారుతున్న తీరుపై నవతెలంగాణ కథనం.. గత నలభై సంవత్సరాలకు, ఇప్పటికి గ్రామీణ వాతావరణంలో చాలా మార్పులు జరిగాయి. మనం పాత కాలాన్ని ఓసారి నెమరువేసుకుంటే ఏ మారుమూల ప్రాంత గ్రామమైనా ఇంతగా అభివృద్ధి చెందలేదనే చెప్పాలి. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత చాలా ఊర్లను మండలాలుగా ఏర్పాటు చేయడంతో బిల్డింగ్ ల నిర్మాణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. వీర్నపల్లి, రుద్రంగి గత నలభై సంవత్సరాలకు ఇప్పటికి రూపురేఖలు భారీగా పెరిగాయి. గతంలో చూస్తే ఏ పల్లెలో చూసిన పూరి గుడిసెలు, పెంకుటిళ్లు, ఛత్రశాల, చుట్టూ భవంతి బోల్ బంగ్లా, అనే పేరుతో పిలువబడే ఇండ్లు కనపడేవి కానీ ఇప్పుడు కాలానుగుణంగా అవి కనుమరుగై పోతున్నాయి. అంటే నాటికి నేటికీ ఆర్థిక అభివృద్ధి పెరిగిందని చెప్పవచ్చు. ఒకప్పుడు ఏ గ్రామాల్లో చూసిన నిరక్షరాస్యత ఉండేది. గత ఇరవై సంవత్సరాల వ్యవధిలో ప్రతి ఇంటిలో విద్యావంతుల సంఖ్య పెరిగింది. దీంతో వివిధ రంగాల్లో యువత ఉద్యోగం చేస్తూ పట్టణాల్లో ఉంటున్నారు. మరో వైపు కొందరు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాల్లో భారీ వేతనాలు ఉండగా.. ఆర్థికాభివృద్ధితో ప్రజలు గ్రామాల్లో ఉన్న పాత పెంకుటిండ్లను పూర్తిగా కూల్చివేసి, డుప్లెక్స్ కడుతున్నారు. ఇవి అన్ని సౌకర్యాలతో కూడిన హంగు, రంగుల భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో 60 శాతం పాత కాలపు ఇండ్లను తొలగించారు. మరో పది సంవత్సరాల్లో పెంకుటిల్లు కనుమరుగవుతాయని పెద్దలు అంటున్నారు. దీంతో గ్రామీణం దాని ఆనవాళ్ళను కోల్పోతోందని తేలకగా అర్థమవుతోంది.

# జీవితాన్ని మార్చేది ఆలోచన విధానమే..



దుబ్బాక :అమృత్ తెలంగాణ: నేటి విద్యార్థులు బట్టి చదువులను పక్కన పెట్టాలని, ఆసక్తి ఉన్న సబ్జెక్టులపై పట్టు సాధించి.. జీవితంలో ఆకాశమంత ఎత్తుకు ఎదగాలని, మన ఆలోచన విధానమే జీవితాన్ని మార్చేస్తుందని డీసీపీ మధుకర్ స్వామి అన్నారు. మొబైల్ ఫోన్లకు దూరంగా.. పుస్తకాలకు దగ్గర ఉండాలన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్, వాసవి, లయన్స్ క్లబ్ ల సహకారంతో అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వాట్ నెక్స్ట్" అన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

దుబ్బాక లో ఎస్ఐ గా జీవితాన్ని ప్రారంభించి నేడు ఎస్పీ స్థాయికి ఎదిగానని, ఈ ప్రాంతాన్ని మరువబోనని స్పష్టం చేశారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్త వహించాలని సూచించారు. పోలీస్, రైల్వే లలో ఉద్యోగాలు పొందగోరే విద్యార్థులు తమను సంప్రదిస్తే అన్ని తామే ఉచితంగా సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎస్ఐ తౌడ సత్యనారాయణ ను, వాసవి క్లబ్ బాధ్యులు చింతరాజు లను డీసీపీ మధుకర్ స్వామి అభినందించారు.

అనంతరం దుబ్బాకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణతో కలిసి డీసీపీ మధుకర్ స్వామి మొక్కల్ని నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రొఫెసర్లు లక్ష్మీ ప్రసన్న, భవాని, నల్ల నాగరాజు, ఫౌండేషన్ వాలంటీర్లు, కాలేజీ లెక్చరర్లు, పలువురు పాల్గొన్నారు

# పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పాశమైలారం ప్రమాద స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులను పరామర్శించనున్నారు. ప్రమాద స్థలాన్ని ఈ ఉదయం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్, మంత్రి దామోదర రాజనర్సింహ పరిశీలించారు.పాశమైలారం పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 42కి చేరినట్టు సమాచారం.


# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్‌ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ

సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.








ఈశాన్యామహేశ్వరి

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com